29 నుంచి జాతీయ సమావేశాలు

ఖైరతాబాద్, మార్చి 26 : భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈ నెల 29 నుంచి ఘట్‌కేసర్‌లోని రాష్ట్రీయ విద్యా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ గండ్ల తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలో పనిస్తున్న ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, బీడీ, భవన నిర్మాణ కార్మికులు, డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన 44 ఫెడరేషన్ల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

చెత్తను రోడ్లపై వేయకూడదు

ఐడీహెచ్‌కాలనీలో అవగాహన కల్పిస్తున్న యూసీడీ అధికారి నర్సింహ

బన్సీలాల్‌పేట్, మార్చి 26: ఇంట్లోని చెత్తను రోడ్లపై వేయకూడదని, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే రిక్షా కార్మికులకే అందజేయాలని జీహెచ్‌ఎంసీ యూసీడీ అధికారి నర్సింహ అన్నారు. మంగళవారం న్యూబోయిగూడలోని ఐడీహెచ్‌కాలనీలో ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. చెత్త కుండీలు లేని నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి పరిచి, దేశంలోనే బెస్ట్ సిటీ అవార్డు అందుకున్న ఘనత మనదేనని ఆయన తెలిపారు. కానీ, కొందరు తమ ఇంటి చెత్తను రోడ్డుపై వేయడం వల్ల అపరిశుభ్రమైన వాతావరణం నెలకొనడం వల్ల రోగాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు.

చేతిరాత పోటీలో ప్రథమ బహుమతి

హిమాయత్‌నగర్,మార్చి26: నారాయణ విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దాండీ-స్టైలస్, అందమైన చేతిరాత పోటీ పరీక్షలో నారాయణగూడలోని నారాయణ స్కూల్‌లో మొదటి తరగతి చదువుతున్న విద్యార్థి స్నేహిత్ తన ప్రతిభ చాటాడు.ఐదు రౌండ్లలో తన ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయిలోనే ప్రథమంగా నిలిచి మొదటి బహుమతి అందుకున్నారు. మంగళవారం బహుమతితో పాటు గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం, జ్ఞాపికను నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు శరణి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఈ-చాంప్స్ కో ఆర్డినేటర్స్ భవాని, మహేశ్వరి, ఏజీఎం బాల పరమేశ్వరి,ప్రిన్సిపాల్ హర్‌నీత్‌కౌర్,వైస్ ప్రిన్సిపాల్ మోహి ఉన్నిసా పాల్గొన్నారు.

ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పరిశోధక విద్యార్థులు

పీహెచ్‌డీ ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 26: ఓయూలో పీహెచ్‌డీ కోర్సుల ఫీజు పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ.. 2022-23 విద్యాసంవత్సరానికి రూ.2వేలున్న ఫీజును ఎలాంటి హేతుబద్ధత లేకుండా ఆర్ట్స్, సోషల్‌సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, లా, ఎడ్యుకేషన్ విభాగాలకు రూ.20వేలు, ఇతర విభాగాలకు రూ.25వేలకు పెంచారని చెప్పారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏడాది కాలంగా పరిశోధక విద్యార్థులు అనేక నిరసనలు చేశారని గుర్తు చేశారు. ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంలో అధికారులు జాప్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం తమ వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. వచ్చే నెల 23న జరిగే స్టాండింగ్ కమిటీ సమావేశంలో అన్ని విభాగాల డీన్లతో మాట్లాడి ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చారని వివరించారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు స్పందన, బొడ్డుపల్లి అఖిల్, చేవెళ్ల యాదగిరి, పొట్టెపాక సందీప్, కిరణ్, మహేశ్, లక్ష్మణ్, స్వరాజ్, ఆంజనేయులు గౌడ్, శివాజీ, గోవర్ధన్, నరేందర్, అనురాజ్, రవి, జయప్రకాశ్ నారాయణ, సాయివినీత్, సోను, సాయిస్వరాజ్ పాల్గొన్నారు.

సేల్స్ రంగంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

షాపింగ్ మాల్‌ను సందర్శించిన ఎస్ఆర్డీ సంస్థ విద్యార్థులు

బన్సీలాల్‌పేట్, మార్చి 26: ఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణా కేంద్రంలోని 45 మంది విద్యార్థులను మంగళవారం కవాడిగూడలోని సత్వ నెక్లెస్ మాల్‌కు తీసుకుని వెళ్లారు. నిరుద్యోగులకు నెలరోజుల పాటు ఉచితంగా కస్టమర్ సేల్స్ రిలేషన్‌షిప్ కోర్సులో శిక్షణ అందించి అనంతరం వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎస్ఆర్డీ ప్రతినిధులు నీలకంఠ, పవిత్ర, కిరణ్‌కుమార్ తెలిపారు. ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా షాపింగ్ కాంప్లెక్స్, మాల్‌లో ఉండే షోరూంలలో సేల్స్ సిబ్బంది దుస్తులు, నడవడిక, మాట్లాడే విధానం, సమయపాలన, క్రమశిక్షణ, కస్టమర్లను ఆకట్టుకునే పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. చుదువుకున్న నిరుద్యోగులకు ఈ రోజుల్లో సేల్స్ రంగంలో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటి గురించి నైపుణ్య శిక్షణ అందిస్తే వారు జీవితంలో స్థిరపడతారన్నదే తమ లక్ష్యమని ఎస్ఆర్డీ సంస్థ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

హుండీ ఆదాయం రూ. 1,43,570

కవాడిగూడ, మార్చి 26 :దోమలగూడ శ్రీహనుమాన్ ఆలయం హుండీని మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు బి. సురేఖ, కార్యనిర్వహణాధికారి ఎం. దేవనాథం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్ సమక్షంలో ఉదయం 11 గంటలకు మూడు నెలలకు సంబంధించిన 3 హుండీలను లెక్కించగా రూ. 1,43,570 ల ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన పూజారులు ప్ర భు, మహేందర్, ఆలయ కమిటీ మాజీ సభ్యులు గద్దె వేణుగోపాల్, జంగా పరమేశ్వర్, స లంద్రి శ్రీనివాస్ యాదవ్, ల క్ష్మీనారాయణ, వై. సంతోష్ కుమార్, రా హుల్, వీడీ నర్సింగ్ రావు, వెంకట్‌రెడ్డి, సంజయ్ సింగ్, లక్ష్మణ్, సురేశ్, శేఖర్, కరుణాకర్, పాల్గొన్నారు.

ఉచిత కుట్టుశిక్షణ

కాచిగూడ,మార్చి 26: అంబర్‌పేట శ్మశాన వాటిక ప్రబంధక కమిటీ ఆధ్వర్యంలో హర్రస్‌పెంట శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉచితంగా కుట్టుశిక్షణ ఇస్తున్నామని కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. మంగళవారం నింబోలిఅడ్డాలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతిబ్యాచ్‌కు 90 రోజులు పాటు స్టిచింగ్, కటింగ్ శిక్షణ ఉంటుందని, అనంతరం బెస్ట్ ఫర్ఫామెన్స్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. వివరాలకు 7286070331లో సంప్రదించాలని కోరారు.

కామర్స్ అధ్యాపకురాలికి ఓయూ డాక్టరేట్

సీహెచ్ రోజారాణికి డాక్టరేట్ అందజేస్తున్న ప్రొఫెసర్ కృష్ణచైతన్య, డాక్టర్ సంధ్యారాణి

బన్సీలాల్‌పేట్, మార్చి 26: కామర్స్ అధ్యాపకురాలు చెన్న రోజారాణి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 'ఇవాల్యువేటింగ్ సీఎస్ఆర్ యాక్టివిటీస్-ఏ స్టడీ ఆన్ మహారత్న కంపెనీస్ ఇన్ ఇండియా' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఓయూ కామర్స్ కళాశాల, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యారాణి పర్యవేక్షణలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణచైతన్య, కామర్స్ విభాగం హెచ్‌ఓడీ సీనియర్ ప్రొఫెసర్ చెన్నప్ప, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, గైడ్ డాక్టర్ సంధ్యారాణి రోజారాణిని అభినందించారు. ఆమె కోరిలోని మహిళా విశ్వవిద్యాలయంలో కామర్స్ అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు.

లష్కర్ జిల్లా ఏర్పాటు కోసం అయ్యప్పకు పూజలు

శబరిమలైలో పూజలు చేస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి నేతలు

సికింద్రాబాద్, మార్చి 26: లష్కర్ సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు కోసం శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించారు. అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో జిల్లా సాధన సమితి నాయకులు అయ్యప్ప కృప కావాలని ఆశీర్వచనాలు పొందారు. జిల్లా ఏర్పాటు అయితే సికింద్రాబాద్ నుంచి కాలి నడకన అయ్యప్ప కొండకు వస్తామని మొక్కుకున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీగణేశ్

కంటోన్మెంట్, మార్చి 26: ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ అందే విధంగా కృషి చేస్తానని కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీగణేశ్ అన్నారు. నియోజకవర్గంలోని అరో వార్డు తాడ్‌బండ్‌లో మంగళవారం పర్యటించిన శ్రీగణేశ్.. స్థానిక మహిళలు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎంపీ, కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరిగే లోక్‌సభతో పాటు కంటోన్మెంట్ ఉపఎన్నికలో చేతి గుర్తుపై వేసి సంక్షేమ సర్కారుకు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ బి-బ్లాక్ ప్రెసిడెంట్ తుపాకి స్వరూప, మలకబేగం, ధనలక్ష్మి, సీతల్, అబిద్, ఖాజా, స్థానిక మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పర్యటన



రత్నానగర్ నూతన కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, మార్చి 26 : కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం నల్లకుంట డివిజన్‌లోని రత్నానగర్, సత్యానగర్‌లో కార్పొరేటర్ వై.అమృతతో కలిసి పర్యటించారు. సత్యానగర్, రత్నానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, రత్నానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి.నర్సిగ్ రావు, సంయుక్త కార్యదర్శి వీరయ్యగౌడ్, బస్తీ వాసులు ఎస్.లక్ష్మణ్‌గౌడ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

కాచిగూడ, మార్చి 26 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆ ధ్వర్యంలో డిప్లామా, బీఎస్సీ ఫ్యాషన్, టెక్నాలజీ కోర్సులకు యువతులు, మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నిఫ్ట్ డైరెక్టర్ కె.రాముయాదవ్ తెలిపారు. మంగళవారం నిఫ్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆసక్తిగల వారు 9030 610033 / 55లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సన్మానం

కాచిగూడ, మార్చి 26 : మహిళలతోనే అభివృద్ధి జరుగుతుందని హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ రా యల్, హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘసేవకురాలు కె.సం జనను సన్మానించారు. కార్యక్ర మంలో లయన్ ఆకుల రవీంద ర్‌రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పా ల్గొన్నారు.

పద్మశాలీలకు లోక్‌సభ స్థానాలను కేటాయించాలి

హిమాయత్‌నగర్,మార్చి 26: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు రెండు లోక్‌సభ స్థానాలను కేటాయించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి,రాష్ట్ర అధ్యక్షుడు మురళి,మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కోరారు.మంగళవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టెస్కోతో అమలయ్యే నేతన్న బీమా చేనేత మిత్ర,హెల్త్‌కార్డు వంటి పథకాలకు నిధులు కేటాయించి వాటిని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం చేనేత రాష్ట్ర,జాతీయ అవార్డులు అందుకున్న గ్రహీతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథం, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల,ఇంజినీరింగ్ వి భాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాం డురంగయ్య, నాయకులు మాచర్ల రాంచందర్,మెతుకు సత్యం, రమేష్, అవ్వారి భాస్కర్, గుంటక రూప,అమరేందర్,కత్తుల సుదర్శన్, అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లైంగిక దాడికి యత్నం.. ఐదేండ్ల జైలు శిక్ష

మారేడ్‌పల్లి, మార్చి 26: బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఐదేండ్ల జైలు శిక్షను నాంపల్లి 12వ అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ కోర్టు విధించింది. పోలీసుల వివరాల ప్రకారం సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లో ఉండే ఇండియన్ క్రిస్టియన్ మ్యాట్రిమోనీలో 2021 మే 5న 16 సంవత్సరాల బాలిక జాబ్‌లో జాయిన్ అయింది. అదే నెల 7న అదే సంస్థలో మేనేజర్‌గా పనిచేసే సురేశ్ అనే వ్యక్తి బాలికకు కంప్యూటర్ పై శిక్షణ ఇస్తున్నట్లు నటిస్తూ.. లైంగిక దాడికి యత్నించాడు. ఆ బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పింది. దీంతో బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్‌గౌడ్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. దీంతో నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి అనిత మంగళవారం నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటటు రూ.12 వేల జరిమానాను విధించింది.

కలుషిత నీటి సరఫరా పరిశీలన

అంబర్‌పేట, మార్చి 26 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ పాములబస్తీలో నల్లాల్లో కలుషిత నీటి సరఫరాపై ' తాగునీటిలో మురుగు నీరు కలుషితం ' శీర్షికన 20 రోజులుగా కలుషిత నీరు సరఫరాపై ' నమస్తే తెలంగాణ' లో 25న వచ్చిన వార్తా కథనానికి వాటర్ వర్క్స్ అధికారులు స్పందించారు. డివిజన్ కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ అధికారులను తీసుకొని మంగళవారం ఉదయాన్నే పాములబస్తీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. కార్పొరేటర్ బి.పద్మ, వాటర్‌వర్క్స్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, సీవరేజీ సిబ్బంది యాదయ్యలతో కలిసి బస్తీలో సమస్యను తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బాలాజీ, మమత పాల్గొన్నారు.

పాములబస్తీలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సమస్య వివరాలు బస్తీవాసులను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన అనిల్‌కుమార్ యాదవ్

కాచిగూడ, మార్చి 26 : మాజీ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను గెలిపిస్తాయని అఖిల భారత యాదవ మహాసభ అంబర్‌పేట నియోజవవర్గం కన్వీనర్ జంగాల అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌ని గెలిపించి, హైదరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

యశోద ఆర్గానిక్స్‌కు ఇన్నోవేటివ్ అవార్డు

చిక్కడపల్లి, మార్చి 26 : ది కనెక్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని యశోద ఆర్గానిక్స్ సంస్థకు ఇన్నోవేటివ్ బిజినెస్ అవార్డు అందజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ హెడ్ జయేశ్‌రంజన్, యశోద ఆర్గానిక్స్ ప్రొప్రైటర్ అశోక్‌కుమార్ అవార్డును అందుకున్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య వారికి అవార్డు అందజేశారు. అశోక్ కుమార్ మాట్లాడు తూ ఆరేండ్లుగా గానుగ నూనెలు, ఆర్గానిక్ సిరిధాన్యాలు, పప్పులు సరైన ధరలకు విక్రయిస్తున్నందుకు అవార్డుకు ఎంపిక చేశారన్నారు.

జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న అశోక్‌కుమార్

కాంగ్రెస్ పాలనలో మాదిగలకు అన్యాయం

ఖైరతాబాద్, మార్చి 26 : కాంగ్రెస్ పాలనలో మాదిగలకు న్యాయం జరుగడం లేదని నేషనల్ ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యక్షుడు చింతా భగవాన్ ప్రసాద్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 80 లక్షల మంది దళిత జనాభా ఉంటే అందులో 62 లక్షల మంది మదిగలే ఉన్నారన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు సైతం మాలలకు ప్రాధాన్యతనిస్తూ మాదిగలను విస్మరించారని ఆరోపించారు. త్వరలోనే జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. రెండు ఎమ్మెల్సీ పదవులతో పాటు, కార్పొరేషన్లలో కనీసం నాలుగు మాదిగలకే కేటాయించాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులలో మాదిగలకు మూడింట రెండు వంతుల నిధులు ఇవ్వాలని కోరారు.

ధర్మభిక్షం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

ధర్మభిక్షం పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హిమాయత్‌నగర్,మార్చి26: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం సమాజానికి అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా,చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ధర్మభిక్షం 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం హిమాయత్ నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ధర్మభిక్షం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ధర్మభిక్షం చిన్ననాటి నుంచే ఉద్యమ బాట పట్టి అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చే శారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ధర్మభిక్షం క్రియా శీలక పాత్ర పోషించారని, మనిషిని మనిషిగా గుర్తించి, గౌరవించడంలో ఆదర్శప్రాయులని కొనియాడారు.

కాలిగ్రఫీ పోటీల్లో.. ప్రథమ బహుమతి

అంబర్‌పేట, మార్చి 26 : నారాయణ విద్యాసంస్థల రాష్ట్రస్థాయి కాలిగ్రఫీ పోటీల్లో డీడీ కాలనీకి చెందిన నారాయణ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి సాహితిప్రియకు ప్రథమ బహుమతి వచ్చింది. ఉపాధ్యాయ విభాగంలో ఉపాధ్యాయురాలు స్వాతి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ పి.శరణి, జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్, ఆర్ అండ్ డీ మహేశ్వరి, కో-ఆర్డినేటర్స్ ఆజాద్, లక్ష్మి, భవాని, నూర్జహాన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సవిత, వైస్ ప్రిన్సిపాల్ వి.సుజాత ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి సాహితిప్రియ, ఉపాధ్యాయురాలు స్వాతి లను అభినందించారు.

PUBLIC NOTICE

The general public are hereby inform that my client SIDDHAPURAM SHIVA KUMAR S/o. Late Mahadevaiah, H.No. 12-11-1798/8, Amber Nagar, Warasiguda, Sec'bad, is the absolute owner and possessor of the below mentioned schedule property having acquired the same under Regd. Release Deed Doc. No. 444/2020 dt.10-02-2020 from his brother S.Shiva Darshan and 3 sisters Sanku Veeramani, N.Sunitha & P.Kavitha, who jointly succeeded the H.No.12-11-1684/88 from their mother Siddhapuram Shiva Lingamma, who purchased the same under a Regd. Sale Deed Doc. No.218/1985 and also acquired the H.No.12-11-1798/8 from their father Siddhapuram Mahadevaiah. Since the date of purchase my client is in possession of the same and he is intending to mortgage the same to financial institutions.

Hence, the general public if any person/s has claim, title or interest over the above said property may approach the undersigned with relevant documents within 7 days from this notice. Thereafter no objections will be entertained.

SCHEDULE PROPERTY

All that the H.No.12-11-1684/ 88 & 12-11-1798/8, admeasuring 175 Sq.Yds. consisting of Ground, first and second floors, situated at Amber Nagar, Warasiguda, Sec'bad bounded by: **NORTH:** Balwadi School, **SOUTH:** Road, **EAST:** House No.12-11-1684/ 86, **WEST:** Lane.

Sd/- B.VIJAYASIMHA REDDY
Advocate
Plot No.175, Mithila Nagar, RCI Road, Jillelaguda, Hyd-79. Ph: 9032120208